తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శుక్రవారం-24-అక్టోబర్-2025 | సంపుటి:3 | సంచిక:146 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in



# హైదరాబాద్‌లో సౌత్‌వెస్ట్ విమానయాన సంస్థ పరిశోధనా కేంద్రం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ఆహ్వానించారుబీ 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మూడు ట్రిలియన్లుగా మార్చడమే లక్ష్యం



**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

అమెరికాకు చెందిన ప్రముఖ విమానయాన సంస్థ సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ తన ప్రపంచ స్థాయి నూతన ఆవిష్కరణల కేంద్రం (గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. అంతర్జాతీయ పెట్టుబడులకు, సాంకేతిక అభివృద్ధికి కేంద్రంగా మారుతున్న హైదరాబాద్‌లో ఈ కేంద్రాన్ని నెలకొల్పాలని సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్ తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వాగతించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో సౌత్‌వెస్ట్ విమానయాన సంస్థ ప్రతినిధుల బృందం తమ నిర్ణయాన్ని వెల్లడిరచింది.

మిగతా 2లో..



## బోరబండలో మంత్రి సీతక్క విస్తృత ప్రచారం

### నవీన్ యాదవ్ గెలుపు లాంచనమే

**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రోజురోజుకు వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మంత్రి సీతక్క బోరబండ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి కాంగ్రెస్కు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి సీతక్క, జూబ్లీహిల్స్ గల్లీలో పుట్టి పెరిగిన యువకుడు నవీన్ యాదవ్కు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

మిగతా 2లో..



## ఘట్కేసర్ ఘటన
## బాధితుడు సోనును పరామర్శించిన డా. కె. లక్ష్మణ్, బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ ప్రాంతంలో గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ప్రయత్నించి, కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన గోరక్షాదళ్ సభ్యుడు సోను (ప్రశాంత్)ను బీజేపీ నాయకులు నేడు పరామర్శించారు. రాజ్యసభ సభ్యులు, బీజేపీ జాతీయ అధ్యక్షులు (ఓబీసీ మోర్చా) డా. కె. లక్ష్మణ్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌తో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సోనును పరామర్శించిన నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో..

## ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అడ్డుగోడ తొలగింపు
- పంచాయతీ రాజ్ చట్టంలో మార్పు నిర్ణయం..మంత్రివర్గం ఆమోదం
- ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టు 2027 నాటికి పూర్తి
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మంత్రివర్గం చర్చ
- హైకోర్టు తీర్పు తరువాత నిర్ణయం
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులు వేగం




**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రస్తుతం అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

మిగతా 2లో..



## రిజిస్ట్రేషన్ శాఖలో కొత్త సబ్ రిజిస్ట్రార్ల నియామకం

- 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం
- మంత్రి పొంగులేటి సంచలన ప్రకటన

**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో మరో ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖలో (స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ) కీలక నిర్ణయం తీసుకుంటూ కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లను నియమించింది. ఈ నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు మీడియాకు వెల్లడిరచారు. నూతనంగా నియమితులైన ఈ అధికారులు తక్షణమే తమ బాధ్యతలను స్వీకరించారని ఆయన తెలియజేశారు.

మిగతా 2లో..




## బండ్లగూడలో భారీగా గంజాయి పట్టివేత

- రూ.2.7 కోట్ల విలువైన 908 కిలోల గంజాయి స్వాధీనం

**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడిరది. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.2.7 కోట్ల బహిరంగ మార్కెట్ విలువ గల 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

మిగతా 2లో..



## వీవోఏల జీతం పెంచుతామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

- వీవోఏల కోసం లాఠీ దెబ్బలు తినేందుకైనా సిద్ధం
- వీవోఏ ఆడబిడ్డలను ఇబ్బంది పెడితే ఊరుకోను
- వీవోఏల జీతం 8 వేల రూపాయల నుంచి 26 వేలుగా పెంచాల్సిందే
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2లో

## మంత్రి వేధింపుల వల్లే సీనియర్ ఐఏఎస్ రిజ్వీ రాజీనామా

### బీఆర్ఎస్ ఆరోపణ



**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారి సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకోవడం తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. 1999 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారికి పదవీ కాలం ఇంకా ఎనిమిదేళ్ల వరకు మిగిలి ఉండగా, అక్టోబర్ 31 నుండి అమలులోకి వచ్చేలా ఆయన వీఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం దానిని ఆమోదించింది. అయితే, ఆయన రాజీనామాకు వెనుక అధికారిక కారణాల కంటే, రాజకీయ ఒత్తిడి మరియు మంత్రుల జోక్యం ప్రధాన కారణాలుగా ఉన్నాయని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

మిగతా 2లో..

శుక్రవారం - 24 - అక్టోబర్ 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

## బోరబండలో మంత్రి సీతక్క విస్తృత ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి ఒక మలుపు అవుతుందని ఆమె స్పష్టం చేశారు. అందుకే, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ను గెలిపించుకోవాలని ఓటర్లకు వివరించారు. ఈ ప్రచారంలో ఆమె టిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేస్తూ, అది బిజెపికి బీ టీమ్గా పని చేస్తోందని ఆరోపించారు. మంత్రి సీతక్క ప్రచారానికి ఓటర్ల నుంచి మంచి స్పందన లభించింది. అధికార కాంగ్రెస్కు ఓటేస్తేనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని తాము నమ్ముతున్నామని, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటామని ఓటర్లు స్పష్టం చేసినట్టు సమాచారం.

మీడియాతో మంత్రి సీతక్క

అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క, గత మూడు రోజులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తాము విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను ఆశీర్వదించాలని కోరుతున్నామని తెలిపారు. "మా ప్రచారానికి మంచి ప్రజాస్పందన వస్తుంది. ప్రజా స్పందన చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం. నవీన్ యాదవ్ గెలుపు కేవలం లాంచనమే" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్కు వస్తున్న ఈ ప్రజా స్పందన వోర్చుకోలేక టిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, అబద్ధాలనే నమ్ముకొని ఎన్నికల బరిలో దిగిన టిఆర్ఎస్కు ఓటమి తప్పదని సీతక్క విమర్శించారు.

## ఘట్కేసర్ ఘటన బాధితుడు సోనును పరామర్శించిన డా. కె. లక్ష్మణ్, బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

ఘట్కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిని అడ్డుకోగా, ఎంఐఎం నాయకులు కాల్పులు జరిపిన ఘటనలో సోను తీవ్రంగా గాయపడినట్టు డా. లక్ష్మణ్ పేర్కొన్నారు. గోరక్షకులపై జరిగిన ఈ దాడిని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండిరచారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బండ్లగూడలో భారీగా గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడిరచారు. ఒడిశాలోని మల్కన్గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రలోని నాసిక్ వైపు గంజాయిని రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. అరెస్ట్ అయిన నిందితులను డ్రైవర్/ట్రాన్స్పోర్టర్ అయిన మొహమ్మద్ కలీం ఉద్దీన్ షేక్ సోహైల్, మొహమ్మద్ అఫ్జల్ అలియాస్ అబ్బుగా గుర్తించారు. పరారీలో ఉన్న నిందితుల వివరాలను కూడా డీసీపీ వెల్లడిరచారు. హైదరాబాద్కు చెందిన రహమాన్ (ప్రధాన రవాణాదారుడు), ఒడిశాకు చెందిన జిథు, శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నారని తెలిపారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ ఈ గంజాయిని కొనుగోలు చేస్తుండగా, ఒడిశాలోని మల్కన్గిరి అటవీ ప్రాంతంలో సురేష్, జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని చెప్పారు.

నిందితులు 28 హెచ్డీపీఈ సంచుల్లో నింపిన గంజాయిని ఐషర్ డీసీఎం ట్రాన్స్పోర్ట్ వాహనంలో జీడిపప్పు బస్తాల కింద దాచి, వాటిపై టార్పాలిన్ కప్పి హైదరాబాద్ మీదుగా నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు డీసీపీ వివరించారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు నిర్వహించగా ఈ భారీ గంజాయి పట్టుబడిరదన్నారు. పరారీలో ఉన్న నిందితుల్లో ప్రధాన నిందితుడు సురేష్, ఒక్క ట్రిప్కు రూ. 3 నుంచి 5 లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్కు ఆఫర్ చేయగా, దానితో రెహమాన్ గంజాయి సరఫరాకు అంగీకరించినట్లు విచారణలో తేలిందన్నారు. అరెస్ట్ అయిన నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో గుర్తించినట్లు డీసీపీ చైతన్య కుమార్ తెలిపారు. పోలీసులు నిందితుల నుంచి ఐషర్ డీసీఎం ట్రాన్స్పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో కొత్త సబ్ రిజిస్ట్రార్ల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో సాధించిన పురోగతిని వివరించారు. "కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే సుమారు 70 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం" అని ఆయన ప్రకటించారు.

### ఉపాధి అవకాశాల విస్తరణ

రిజిస్ట్రేషన్ శాఖలో నియమించిన 14 మంది సబ్ రిజిస్ట్రార్లతో పాటు, జీపీవోలు (గ్రామ పంచాయతీ కార్యాలయం ఉద్యోగులు), ఇంజినీర్లు, సర్వేయర్ల వంటి వివిధ విభాగాల్లో నియమకాలు చేపట్టి ప్రభుత్వం ఉపాధి అవకాశాలను విస్తృతపరిచిందని మంత్రి తెలిపారు. గత పాలకులను విమర్శిస్తూ, "గత కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కలలు కల్లలు అయిపోయాయి. ఉద్యోగాలు భర్తీ కాక యువత తీవ్ర నిరాశకు గురైంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేరుస్తూ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నియామకాల ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ కల్పనకు ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి నిరూపించిందని ఆయన వివరించారు.

## కాంగ్రెస్ కార్యాలయానికి భూమి కేటాయింపు

- సీఎం రేవంత్ రెడ్డికి డీసీసీ కార్యాలయం కోసం మంత్రి తుమ్మల విన్నపం
- స్థలం కేటాయింపుకు క్యాబినెట్ ఆమోదం
- సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు



**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయానికి ప్రభుత్వ భూమి ఎకరం కేటాయిస్తూ క్యాబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఖమ్మం నగరంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పాత భవనం కావడం, అవసరాలకు అనుగుణంగా లేకపోవడంతో నూతన కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు చేయాలని మంత్రి తుమ్మలకు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ 21 ఫిబ్రవరి 2024న వినతి పత్రం అందజేశారు. దీంతో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఖమ్మం నగరంలోని బురాన్ పురంలో గల ఎన్ఎస్పి స్థలం సర్వేనెంబర్ 93 లో ప్రభుత్వ భూమి కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపారు. నూతన కార్యాలయం నిర్మాణానికి ఎన్.ఎస్పీ లో ఎకరం భూమి కేటాయింపు చేస్తూ నిర్ణయం తీసుకుంది. నూతన జిల్లా పార్టీ కార్యాలయం కోసం ప్రభుత్వ భూమి కేటాయింపు పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తుంది.

## ..సీనియర్ ఐఏఎస్ రిజ్వీ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం రెవెన్యూ (ప్రొహిబిషన్ ఎక్సైజ్) ప్రిన్సిపల్ సెక్రటరీగా రిజ్వీ విధులు నిర్వహిస్తున్నారు. ?రిజ్వీ వీఆర్ఎస్పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మంత్రుల మధ్య ఉన్న అంతర్గత విభేదాల కారణంగానే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సరైన పనులు చేయలేక, తప్పుడు పనులు చేయాలని ఒత్తిడికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని బ్యూరోక్రాట్లు ముఖ్యమంత్రి ఒకవైపు, ఇతర కేబినెట్ మంత్రులు మరోవైపు నుండి ఒత్తిడి చేయడంతో "లోతైన సముద్రం మధ్య చిక్కుకుపోయినట్లుగా" ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి వేధింపుల వల్లే రిజ్వీ వీఆర్ఎస్ తీసుకున్నారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి, అధికారులపై వేధింపులకు నిదర్శనమని కేటీఆర్ ధ్వజమెత్తారు. రిజ్వీ రాజీనామాకు ప్రధానంగా ఎక్సైజ్ శాఖలో టెండర్ల వివాదమే కారణమని తెలుస్తోంది. మద్యం సీసాలపై అతికించే హైసెక్యూరిటీ హోలోగ్రామ్ల టెండర్ల ప్రక్రియను రిజ్వీ ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. పాత వెండర్కే ప్రయోజనం చేకూర్చేలా రిజ్వీ వ్యవహరిస్తున్నారని, అందుకే టెండర్ల ప్రక్రియ ఆలస్యం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ విషయమై మంత్రి జూపల్లి కృష్ణారావు ఏకంగా లిప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లికు లేఖ రాశారు. ఈ లేఖలో రిజ్వీపై చర్యలు తీసుకోవాలని, ఆయన వీఆర్ఎస్ను ఆమోదించవద్దని కూడా మంత్రి కోరినట్లు సమాచారం. మంత్రి నుంచి తీవ్రమైన ఆరోపణలు, చర్యలు తీసుకోవాలని డిమాండ్లు ఎదురైన నేపథ్యంలోనే రిజ్వీ వీఆర్ఎస్కు దరఖాస్తు చేసుకున్నారు. టెండర్ల అంశంలో మంత్రి ఆదేశాలను పాటించకుండా రిజ్వీ ఫైళ్లను తరలించారని, ఇది వ్యాపార నియమాలను ఉల్లంఘించడమేనని మంత్రి వర్గం ఆరోపిస్తోంది. మరోవైపు, తరుచూ జరుగుతున్న బదిలీల వల్ల విసిగిపోయి, వ్యక్తిగత లక్ష్యాల కోసం రిజ్వీ స్వయంగా ఈ నిర్ణయం తీసుకున్నారని సచివాలయ వర్గాల్లోనూ చర్చ నడుస్తోంది. గత రెండేళ్లలో ఆయన నాలుగుసార్లు బదిలీ అయ్యారు. ఏది ఏమైనప్పటికీ, ఒక సీనియర్ ఐఏఎస్ అధికారి పదవీ కాలం ముగియకముందే రాజీనామా చేయడం, దాని వెనుక ఉన్న రాజకీయ, పరిపాలనా వివాదాలు రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో చర్చకు దారితీశాయి. అధికారులపై రాజకీయ జోక్యం, ఒత్తిడి పెరుగుతోందనే ప్రతిపక్షాల ఆరోపణలకు ఈ ఘటన బలం చేకూర్చింది. ఈ మొత్తం వ్యవహారం కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది.

## హైదరాబాద్లో సౌత్వెస్ట్ విమానయాన సంస్థ పరిశోధనా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

సంస్థకు చెందిన సమాచార విభాగం ప్రధాన అధికారి (చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) లారెన్ వుడ్స్, సాంకేతిక విభాగం ప్రధాన అధికారి (చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్) టామ్ మెరిట్ నేతృత్వంలోని ఈ బృందం పెట్టుబడులకు సంబంధించిన ప్రణాళికలను ముఖ్యమంత్రికి అందించింది. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలు, పురోగతి లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని, వ్యాపార కార్యకలాపాలను సులభతరం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్లో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ఆధునిక సదుపాయాలు ఈ కేంద్రం విజయవంతం కావడానికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణను మరింత ఉన్నత స్థితికి తీసుకు వెళ్లడానికి రూపొందించిన 'తెలంగాణ ఎదుగుదల 2047' (తెలంగాణ రైజింగ్ 2047) ప్రణాళికను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ప్రణాళికలో భాగంగా, 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ (వెయ్యి బిలియన్లు) ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పం అని ఆయన స్పష్టం చేశారు. సౌత్వెస్ట్ విమానయాన సంస్థ వంటి అంతర్జాతీయ సంస్థల సహకారం ఈ లక్ష్యాలను చేరేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో సంస్థ న్యాయ సలహా విభాగం అధిపతి జాసన్ షైయింగ్, హెచ్ఈఎక్స్ సలహా బృందానికి చెందిన సార్థక్ బ్రహ్మ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా ఈ చర్చల్లో భాగమయ్యారు. ఈ పెట్టుబడితో తెలంగాణలో నూతన ఉద్యోగాల కల్పన మెరుగుపడుతుందని అంచనా.

## ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం - 2018లోని సెక్షన్ 21(3)ను తొలగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని మంత్రివర్గం తీర్మానించింది.

**వైద్యరంగ అభివృద్ధి**

**రాష్ట్రంలో వైద్యరంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఎల్బీనగర్, సనత్నగర్, అల్వాల్, వరంగల్ ప్రాంతాల్లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.**

**ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తి దిశగా అడుగులు**

మంత్రివర్గం ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును 2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభం నాటికి పూర్తి చేయాలని నిర్దేశించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాకుండా, ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలను ఫ్లోరైడ్ రహిత ప్రాంతాలుగా మార్చడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో ఇప్పటికే 35 కి.మీ పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులను నిర్దేశిత గడువులోగా అదే ఏజెన్సీ ద్వారా పూర్తి చేయాలని నిర్ణయించారు. అదనపు ఆర్థిక భారం లేకుండా, టన్నెల్ బోరింగ్ మిషన్ బదులు అత్యాధునిక డ్రిల్లింగ్ సాంకేతికతతో ప్రాజెక్టును పూర్తి చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

**బీసీ రిజర్వేషన్లపై చర్చ**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఈ అంశంపై హైకోర్టు తీర్పును అనుసరించి తదుపరి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది.


**విద్యుత్ రంగంలో సంస్కరణలు**

రాష్ట్రంలో 1500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ యూనిట్ల ఏర్పాటు ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది. రామగుండంలో 52 ఏళ్ల క్రితం నిర్మించబడిన 62.5 మెగావాట్ల సామర్థ్యంతో ఉన్న ఆర్టీఎస్-బి థర్మల్ స్టేషన్ కాలపరిమితి ముగియడంతో దానిని తొలగించడానికి మంత్రివర్గం ఆమోదించింది.రాబోయే పది సంవత్సరాల విద్యుత్ అవసరాలు, డిమాండ్ అంచనాలు దృష్ట్యా భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేయాలని విద్యుత్ శాఖను మంత్రివర్గం ఆదేశించింది.

ఈ వివరాలను మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కలిసి సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు.

## వీవోఏల జీతం పెంచుతామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**హైదరాబాద్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** ఇందిరా పార్క్లోని ధర్నా చౌక్ వద్ద వీవోఏలు చేపట్టిన ధర్నాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ వీవోఏల హక్కుల సాధన కోసం లాఠీ దెబ్బలు తినేందుకైనా తాను సిద్ధమని స్పష్టం చేశారు.



మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు వీవోఏల జీతాలను ₹26 వేల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిగా మరిచిపోయారని కవిత విమర్శించారు. "రేవంత్ రెడ్డికి ఇప్పుడు ఆ మాటలు గుర్తులేవు. ఆయనకు తెలంగాణ సోయి లేకుండా జై తెలంగాణ అన □□లు జై సోనియమ్మ అంటున్నాడు," అని ఎద్దేవా చేశారు."సోనియమ్మ కాదు, ధర్నా చౌక్లో జీతాలు పెంచాలని పోరాడుతున్న ఈ తల్లులను చూడాలి. వీవోఏల జీతం 8 వేల రూపాయల నుంచి 26 వేలుగా పెంచాల్సిందే. జాగృతి వారికి అండగా ఉంటుంది," అని కవిత హామీ ఇచ్చారు.

వీవోఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్లలోని 64 లక్షల మహిళలకు రూ. 20 వేల కోట్ల రుణాలు అందించడంలో వీరి సేవలు అపారమని ఆమె ప్రశంసించారు ."ఈ ప్రభుత్వాన్ని వేడుకోవాల్సిన అవసరం లేదు, పిడికిలెత్తి డిమాండ్ చేయాల్సిందే. మీరు లేకుండా 64 లక్షల మహిళల సమూహాలు నడవవు. ఈ ప్రభుత్వం కూడా నడవదు," అని కవిత అన్నారు.

వీవోఏలకు తగిన వేతనం, గౌరవం లభించాలని డిమాండ్ చేస్తూ, "ఇంత పనిచేసే మనకు యూనిఫాం కూడా ఇవ్వలేదు. ఏడాదికి రెండు జతల యూనిఫాంలు ఇవ్వాలి. అది మన గౌరవం గుర్తు," అని పేర్కొన్నారు. ప్రభుత్వం వీవోఏలను ఇబ్బంది పెడితే తాను ముందుండి పోరాటం చేస్తానని కవిత హెచ్చరించారు. "వీవోఏల జీతం పెంచుతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. ఈ ప్రభుత్వం వీవోఏలను మాత్రమే కాదు, తెలంగాణలోని అన్ని మహిళలను మోసం చేసింది. వృద్ధాప్య పింఛన్, ₹2500 సాయం, ఇళ్ల హామీలు ఎక్కడ?" అని ప్రశ్నించారు.

"కాంగ్రెస్ పార్టీకి చెందినవారికే ఇళ్లు ఇస్తున్నారు. తెలంగాణలోని ప్రతి పేదవారికి ఇళ్లు ఇవ్వాలి. ఈ ప్రభుత్వం మొండి, మతిమరుపు, మోసపూరిత ప్రభుత్వం," అని కవిత మండిపడ్డారు."వీవోఏలు ఎలాంటి కార్యాచరణ చేపట్టినా నేను ముందుంటాను. వీవోఏ ఆడబిడ్డలను ఇబ్బంది పెడితే ఊరుకోను," అని కవిత హెచ్చరించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## యువజన కాంగ్రెస్ నాయకుని ఇంటిలో శుభకార్యానికి హాజరైన డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి

**వనపర్తి,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పెబ్బేరు మండలం వైశాఖపురం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు లక్ష్మణ్ నివాసంలో నిర్వహించిన వారి కుమార్తె బర్తడే వ్రతం కార్యక్రమంలో పాల్గొన్నారు.
వారి ఆహ్వానం మేరకు డాక్టర్ ఆదిత్య రెడ్డి కుటుంబ సభ్యులను ఆశీర్వదించి, పూజా కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, మాజీ ఎంపీ టిసి సభ్యులు మన్యం తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, వనపర్తి జిల్లా సోషల్ మీడియా సమన్వయకర్తలు ఎం. దేవన్న యాదవ్, పాతపల్లి చంద్రశేఖర్, గ్రామ నాయకులు తిరుపతయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పురావస్తు పరిశోధనశాలను సందర్శించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**వరంగల్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన మరియు ప్రదర్శనశాలను గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు, శిల్పకళా సంపదను ఎంపీ సమీక్షించారు.ఎంపీ మాట్లాడుతూ, వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణా కార్యక్రమాల పురోగతిని ఎంపీ ఆరాతీశారు.
పురాతన శిల్పకళా సంపద, కాకతీయ శిలాశాసనాలు తెలంగాణ వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయని, వీటి సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని డా. కడియం కావ్య తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా పురావస్తు అధికారులు ఎంపీకి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు, శాసనాల చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఓ.సి మంజూరు చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే



**వనపర్తి,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి మండలం సవాయిగూడెం గ్రామానికి చెందిన జెనిల సాయిబాబా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం కోసం అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆయన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని సంప్రదించి ఆర్థిక సహాయం కోరారు.బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి సానుకూలంగా స్పందించి, ఆయన చికిత్స కోసం రూ. 2 లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు.మంజూరైన ఎల్.ఓ.సి పత్రాన్ని గురువారం హైదరాబాద్ మాదాపూర్‌లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా తమకు ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**నాచారం, అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్‌లోని ఇంద్రనగర్‌లో బుధవారం రాత్రి ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు జరిగింది. ఉత్సవాల ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ ఉత్సవాలను అంజద్, కుదుస్ నాయకత్వంలో నిర్వహించగా, స్థానిక ప్రజలు, యువతా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉత్సవాల్లో పాల్గొన్న ఇతర ప్రముఖులు శ్రీకాంత్ గౌడ్, వాసునూరి ప్రకాష్ రెడ్డి, జీ కృష్ణ రెడ్డి, మెతుకు శ్రీనివాస్ రెడ్డి, నూతనకంటి రాజు, మహేష్ యాదవ్, కృష్ణ యాదవ్, మామిడాల సంతోష్ రెడ్డి, నెమలి సునీల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్, అబ్రహాం తదితరులు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఉత్సవాలు స్థానిక యువతకు సాంస్కృతిక, సామాజిక చైతన్యాన్ని కలిగించే అవకాశంగా ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను దగ్గర నుండి తెలుసుకోవడమే రాజకీయ నాయకుల ప్రధాన బాధ్యత అని ఆయన తెలిపారు.ఉత్సవం సాంస్కృతిక కార్యక్రమాలతో నిండినదిగా జరిగింది. నాట్య ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, ఫోల్ ఆర్ట్ ప్రదర్శనలు ఉత్సవాన్ని మరింత ఆకర్షణీయంగా జరిగాయని అన్నారు.ఈ కార్యక్రమం, నాచారం లోని సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడంలో, ప్రజల మధ్య సానుకూల సామూహిక చైతన్యాన్ని సృష్టించడంలో కీలకమైనదిగా నిలిచింది.

## అశ్వారావుపేట అభివృద్ధికి ఎమ్మెల్యే జారె కృషి.!

**మినీ స్టేడియం, కొత్త వెటర్నరీ ఆసుపత్రుల భవనాల కోసం మంత్రి శ్రీహరికి వినతి.**



**అశ్వారావుపేట, అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముందడుగు వేశారు. రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు-యువజన సర్వీసుల శాఖల మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరిని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రుగొండ మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయడంతో పాటు, నియోజకవర్గంలోని శిథిలావస్థలో ఉన్న పశువైద్య ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, స్థానిక పరిస్థితులను మంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణ చర్యలు చేపట్టాలని అభ్యర్థించారు.

## బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి (ఐ.ఏ.ఎస్)





**నాగారం,అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్, వెస్ట్ సైడ్ భోగారం ను గురువారం రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి ఐ.ఏ.ఎస్. సందర్శించారు.
ఈ సందర్భంగా విద్యార్థినులతో మమేకమై, వారి విద్యా ప్రగతి, శిక్షణా కార్యక్రమాలు, భవిష్యత్ లక్ష్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థినులు క్రమశిక్షణ, కృషి, ధైర్యంతో చదువుకుని సమాజంలో మార్పు తేవగల శక్తిగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకట్ ఉపేందర్ రెడ్డి, నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్, బోధన సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి, సంస్థ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణపై విస్తృతంగా చర్చ జరిగింది.విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, సమాన విద్యా అవకాశాలు అందించడంలో ప్రభుత్వ సంకల్పాన్ని కలెక్టర్ మిక్కిలినేని మనూ చౌదరి పునరుద్ఘాటించారు.

## రక్త దానం కంటే గొప్పది ఈ లోకంలో ఏది లేదు

**రక్తదాతగా వీరబోయిన తిరుపతి**



**హసన్ పర్తి, అక్టోబర్ 23(తెలంగాణ ముచ్చట్లు):** ప్రతి ఒక్కరూ సమాజంలో ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే దానికి ముఖ్య కారణం పోలీస్ అని ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసి అమరులైన పోలీసులకు వారి కుటుంబాలకు సామాజిక వందనాలు తెలుపుతూ వారి త్యాగం చాలా గొప్పదని సామాజిక ఉద్యమకారుడు వీరబోయిన తిరుపతి కొనియాడారు.పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం సందర్భంగా వరంగల్ కమిషన్ రేట్ ఆధ్వర్యంలో మడికొండలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వరంగల్ మున్సిపాలిటీ 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు వీరబోయిన తిరుపతి రక్తదానం చేసి మాట్లాడుతూ నేడు ప్రతి ఒక్కరూ సమాజంలో ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే దానికి ముఖ్య కారణం పోలీస్ అని ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసి అమరులైన పోలీసులకు వారి కుటుంబాలకు సామాజిక వందనాలు తెలుపుతూ వారి త్యాగం చాలా గొప్పదని కొనియాడారు.ఎల్లాపూర్ గ్రామ వీపీఓ జన్ను మధు సూచన మేరకు అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరంలో రక్తదాతగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రాణం ఇవ్వకుండా ఇంకో ప్రాణాన్ని కాపాడే గొప్ప విషయం రక్త దానం లోనే ఉందని కొందరి కన్నీటిని చిరునవ్వుగా మార్చే శక్తి రక్తదానంలో ఉందని ప్రాణం రక్షించడం కంటే గొప్ప పుణ్యం రక్త దానం కంటే గొప్పది ఈ లోకంలో ఏది లేదని,రక్తదానం ఒకరికి ఆశ, మరొకరికి కొత్త ఉదయం లాంటిదని రక్తదానం చేయడం కేవలం సేవ కాదు అది మానవత్వం యొక్క పండుగ అని ఒక మనిషి రక్తదానం చేస్తే ముగ్గురి జీవితానికి వెలుగు లాంటిదని రక్తం వృధా కాదు ప్రతి రక్తపు బొట్టు కొందరికి శ్వాస అని రక్తదానం యొక్క గొప్పతనాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పింగళి ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చేరాలు ఇలానే సామాజిక కార్యక్రమాల్లో ముందుకు సాగాలని కోరుతూ అభినందించారు.

## ఆడబిడ్డపై కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు

**బీఆర్ఎస్ నేత స్వరూప మండిపాటు**



**ములుగు,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నడిపిస్తున్న రాజకీయ నాటకాలపై బీఆర్ఎస్ ములుగు జిల్లా మహిళా సీనియర్ నాయకురాలు పూర్రి స్వరూప తీవ్రంగా స్పందించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణాంతరం వచ్చిన ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి గెలిచే ముఖం కనిపించక చిల్లర రాజకీయాలకు తెరతీసిందని ఆమె విమర్శించారు.
మాగంటి గోపీనాథ్ కుమారుడిని అంటూ ఒక అనామక వ్యక్తితో ఫిర్యాదు చేయించడం కాంగ్రెస్ రాజకీయ దౌర్భాగ్యానికి నిదర్శనమని స్వరూప అన్నారు. "మాగంటి గోపీనాథ్ కుమారుడని చెప్పుకుంటున్న ఆ వ్యక్తి ఇన్ని ఏళ్లుగా ఎక్కడ ఉన్నాడు? తన తండ్రి అంత్యక్రియలపుడు ఎందుకు కనిపించలేదు?" అని ఆమె ప్రశ్నించారు.
రాజకీయంగా దమ్ములేని కాంగ్రెస్ నాయకులు నైతికంగా సునిత గెలుపును అంగీకరించలేక ఆడబిడ్డపై దొంగనాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. "భర్తను కోల్పోయిన మహిళ దుఃఖంలో ఏడుస్తే, మంత్రి పదవి కోసం ఆ ఏడుపునే అవమానపరచడం అనాగరికం" అని స్వరూప అన్నారు.
తండ్రి ఆశయాల సాధనలో కాలు విరిగిన సునిత నిబద్ధతను ప్రజలు గమనిస్తున్నారని, ఆ త్యాగాన్ని అవమానపరచడానికి కాంగ్రెస్ నేతలు వేసే అబద్ధపు కేసులు ప్రజల తీర్పుతో తుడిచిపెట్టుకుపోతాయని హెచ్చరించారు. "ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తారు" అని పూర్రి స్వరూప వ్యాఖ్యానించారు.

శుక్రవారం-24- అక్టోబర్ 2025

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

**కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు వినతి తాడూరి గగన్ కుమార్**

**కాప్రా, అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ కు విజ్ఞప్తి చేశారు.తహసిల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బైరెడ్డి రాజేష్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గగన్ కుమార్ మాట్లాడుతూ కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఇప్పటి వరకు తహసిల్దార్‌గా పనిచేసిన సుచరిత కాపాడిన ప్రభుత్వ భూములను అలాగే సంరక్షించాలని సూచించారు. వివిధ సర్వే నంబర్లలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సూచిక బోర్డులు, కంచెలు కొనసాగేటట్లు చూడాలని అభ్యర్థించారు.దీనిపై బైరెడ్డి రాజేష్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు ఉండదని హామీ ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని, భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహా చారి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**నాచారం, అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, పార్టీ నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. రాఘవేంద్ర నగర్‌లో వర్షాకాలంలో నీరు నిల్వ ఉండడం, పాత డ్రైనేజీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం వంటి సమస్యలపై కాలనీ ప్రజలు పలుమార్లు వినతులు చేశారు. గురువారం రోజు ఆ సమస్య పరిష్కారానికి ప్రారంభం పెట్టడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. అలాగే, ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్య సదుపాయాలు మెరుగుపర్చే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, "ఈ పనులు పూర్తయ్యాక కాలనీలో మురుగు నీటి సమస్యలు తగ్గి ప్రజలకు మేలు జరుగుతుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



## నమస్తే తెలంగాణ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ యువనాయకులు

**-బీఆర్ఎస్ యువనాయకులు బొల్లికొండ వీరేందర్,శ్రీధర్,విజయ్ ప్రకాశ్ రెడ్డి, శరత్ చంద్**

**హనుమకొండ,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ యువనాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. సమావేశంలో బీఆర్ఎస్ యువనాయకులు బొల్లికొండ వీరేందర్, శ్రీధర్, విజయ్ ప్రకాశ్ రెడ్డి, శరత్ చంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేల అనుచరులు జరిపిన దాడి ప్రజాస్వామ్య విలువలను అవమానపరచిన చర్య అని పేర్కొన్నారు. "హనుమకొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల అనుచరుల ఆగడాలను నమస్తే తెలంగాణ పత్రిక బహిర్గతం చేయడంతో జీర్ణించుకోలేక దాడులకు పాల్పడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులు ఇలాంటి దుశ్చర్యలను ప్రోత్సహించడం సిగ్గుచేటు. వారి అనుచరులు, కుటుంబ సభ్యులు నగరంలో భూ దందాలు, సెటిల్మెంట్లు, అరాచకాలకు పాల్పడుతున్నారు. ఆ అవినీతిని వెలికితీసినందుకే ఈ దాడులు జరగడం బాధాకరం" అని వ్యాఖ్యానించారు. పత్రికలలో వచ్చిన వార్తలపై అభ్యంతరం ఉంటే ఖండనల రూపంలో స్పందించడం, లేదా ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి అని, కానీ మీడియాపై బెదిరింపులు, భౌతిక దాడులు చేయడం అంగీకారయోగ్యం కాదని వారు హెచ్చరించారు."ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియాపై దాడులు చేయడం మంచిపద్ధతి కాదు. దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ఈ దాడులకు ప్రేరేపించిన వారిని గుర్తించి శిక్షించాలి" అని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పోగుల రమేష్, ఏకు ప్రవీణ్, కంచర్ల యాకయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చు






**పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**హనుమకొండ,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** రక్తదానం చేయడం ద్వారా మరో ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చని వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీపీ ప్రారంభించి రక్తదాతలను అభినందించారు. శిబిరంలో పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక యువత, వ్యాపారవేత్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు సీపీ సర్టిఫికెట్లు, పండ్లు అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ — "పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ రక్తదానానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి అభినందనలు. రక్తదానం ఒక మహత్తర సేవ. ఇది ఇతరుల ప్రాణాలను కాపాడే మానవతా కర్తవ్యం" అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్‌క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్, వైద్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేమన శతక పుస్తక పంపిణీ కార్యక్రమం ప్రారంభం..!






**ఆషా సంస్థ విద్యార్థులకు ఉచితంగా రెండు వేల పుస్తకాలు అందిస్తోంది.**

**సత్తుపల్లి, అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రచురించిన వేమన శతక పుస్తకాలను ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ పంపిణీ చేశారు. గురువారం సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో దయానంద్ మాట్లాడుతూ, ఆషా సంస్థ ఆధ్వర్యంలో రెండు వేల వేమన శతక పుస్తకాలను ప్రచురించినట్లు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఈ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వంద పద్యాలు నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కూడా దయానంద్ కోరారు.
గార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, వేమన పద్యాలు మాతృభాష అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.
ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి డిపోలో ఆర్టీసీ వినూత్న కార్యక్రమం ప్రారంభం





**ప్రయాణికులకు ఆత్మీయ స్వాగతం, సేవలో కొత్తదనం**

**సత్తుపల్లి, అక్టోబర్ 23 (తెలంగాణ ముచ్చట్లు):** ప్రయాణికులను ఆత్మీయంగా పలకరించి, సేవలో స్నేహభావాన్ని పెంపొందించేందుకు తెలంగాణ ఆర్టీసీ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'ప్రయాణికులకు ఆత్మీయ స్వాగతం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం గురువారం సత్తుపల్లి డిపోలో డిపో మేనేజర్ ఊటుకూరి సునీత ఆధ్వర్యంలో ప్రారంభమైంది. బస్సు ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తుందో, ప్రయాణానికి పట్టే సమయం, మధ్యలో ఆగే స్టాప్‌లు వంటి వివరాలను డ్రైవర్, కండక్టర్‌లు ప్రయాణికులకు వివరించారు. ఆర్టీసీ సేవలను ఆదరించడంతో పాటు సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణం అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.
ఆర్టీసీ ఎండి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యం, సంతృప్తి కోసం సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సిబ్బంది పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లవరం గ్రామంలో మహా పడిపూజ కార్యక్రమం..





**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 23, తెలంగాణ ముచ్చట్లు:** తల్లాడ మండలంలోని మల్లవరం గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ ఎర్రి నరసింహారావు స్వామి ఆధ్వర్యంలో గురువారం మహా పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు హాజరై పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప పడిపూజ లో భాగంగా గేయాలను పాడి ప్రత్యేక పూజలు చేశారు. 40 రోజులు పాటు అయ్యప్ప స్వాములు ప్రత్యేక ఉపవాసం ఉండి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దాసరి వెంకటేశ్వరరావు, ఎర్రి రాఘవరావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, దుగ్గిదేవర తిరుపతిరావు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక





# పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి అయ్యారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ కేటీయించిన ఇంటి స్థలం సంబంధించి సమస్యల పై విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఇప్పటి కే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పక్రీయ మొదలుపెట్టారని, త్వరలోనే సమస్యకు పరిష్కరం లభిస్తుందని తెలిపారు.

# కార్తీక మాసం శుభాకాంక్షలు అయ్యప్ప భక్తులకు శుభవార్త..



**బ్యూరో , అక్టోబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం జిల్లాలోని అయ్యప్ప భక్తులకు టీజేఎస్ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ శబరిమల అయ్యప్ప దర్శనం వెళ్ళుట కొరకు ఖమ్మం రీజియన్ పరిధి లోని ఏటు డిపో మేనేజర్లకు అధునాతనమైన 36 పుష్ బ్యాక్ సీట్లు గల సూపర్ లగ్జరీ బస్సుల ను తక్కువ ధరలకు అయ్యప్ప భక్తులు అడిగిన వెంటనే ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది .అలానే అయ్యప్ప భక్తులకు ఐదు రోజుల ప్రయాణం గాని లేదా ఏడు రోజుల ప్రయాణానికి గాని అనువైన బస్సులు సిద్ధంగా ఉంచాలని చెప్పడం జరిగింది
మరియు ఇట్టి ప్రయాణంలో ఒక గురు స్వామి, ఇద్దరు మణికంఠ స్వాములకు, ఇద్దరు వంట స్వాములకు కూడా ఉచిత ప్రయాణం ఇవ్వాలని అధికారులకు సూచించారు. కావున అయ్యప్ప గురు స్వాములైన, అయ్యప్ప భక్తులైన ఇలాంటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో విడుదల చేశారు . మరిన్ని వివరాలకు అన్ని డిపో మేనేజర్లను డిపో మేనేజర్ల ఫోన్ నెంబర్లు

**ఖమ్మం డిపో మేనేజర్ 9959225958**
**సత్తుపల్లి డిపో 9959225962**
**కొత్తగూడెం డిపో మేనేజర్ 9959225959**
**భద్రాచలం డిపో మేనేజర్ 9959225960**
**మధిర డిపో మేనేజర్ 9959225961**
**మణుగూరు డిపో మేనేజర్ 9959225963**
**సంప్రదించాలని తెలిపారు.**

# కండక్టర్ పై దాడి చేసిన వారిపై చర్యలు

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;** బుధవారం ఖమ్మం డిపోకు చెందిన కండక్టర్ భాగ్య లక్ష్మి ఎక్స్‌ప్రెస్ బస్సు తో మణుగూరు నుండి ఖమ్మం వస్తుండగా రోటరీ నగర్ వద్ద ఒక ద్విచక్ర వాహనం పైన ఇద్దరు వ్యక్తులు వచ్చి కండక్టర్ పై దాడి చేయగా, అట్టి విషయమై కండక్టర్ ఆదిలక్ష్మి ఖానాపురం పోలీస్ స్టేషన్ వద్ద కంప్లైంట్ ఇవ్వగా, ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ వెంటనే స్పందించి, ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ సిఐ తో మాట్లాడి అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆన్ డ్యూటీ ఆర్టీసీ ఉద్యోగులపై ఇలాంటి దాడు చేసిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుని పడతాయని తెలియజేసినారు, ఈ విషయమే ఖానాపురం పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయబడినది. ప్రజలు మరి మరియు ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి సహకరించవలసిందిగా కోరుతున్నారు.



# కోలేటికి ఘన నివాళి

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 23, తెలంగాణ ముచ్చట్లు;**

చింతకాని మండలం జగన్నాధపురం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కోలేటి రాధ తండ్రి కోలేటి గోవిందరావు కర్మ కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య , బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, కాంగ్రెస్ నేత మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ నాగార్జున, సిపిఎం నాయకులు, నేరడ మాజీ సర్పంచ్ కిలారి సూర్య ప్రకాష్ రావు , బండారుపల్లి వెంకటేశ్వర్లు వివిధ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.







# చేతి గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి మద్దతివ్వండి

## తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి

**జూబ్లీహిల్స్,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగల్‌రావు డివిజన్‌లోని 206, 207, 208 బూత్‌ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ భార్య వర్ష యాదవ్‌తో కలిసి తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంగల్‌రావు నగర్ ప్రాంతంలో రూ.3 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.150 కోట్ల వ్యయంతో రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ మరియు తాగునీటి సరఫరా వంటి ప్రజావసర సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న యువ నాయకుడు నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చండి. చేతి గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి మద్దతివ్వండి," అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో బంగారు పతాకం సాధించిన ఎం.డి. అఫ్రిన్

## అఫ్రిన్ కి అభినందనల వెల్లువ

**ఎల్కతుర్తి,అక్టోబర్ 23(తెలంగాణ ముచ్చట్లు) :** ఇటీవల హనుమకొండలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్ (SGF) అండర్-17 బాల, బాలికల రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎల్కతుర్తి మండలానికి చెందిన క్రీడాకారిణి ఎం.డి. అఫ్రిన్ అద్భుత ప్రతిభ కనబరుచుతూ బంగారు పతకం సాధించింది.ఈ సందర్భంగా హనుమకొండ డీఎస్ఏ ఖేలో ఇండియా సెంటర్‌లో డివైఏఎస్ఓ గుంగులోతు అశోక్‌కుమార్ అఫ్రిన్‌ను అభినందించారు. క్రీడాకారిణిని తీర్చిదిద్దిన ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ దేవరకొండ ప్రభుదాసు ను కూడా సన్మానించారు. ఈనెల 27వ తేదీన అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి (నేషనల్) బాక్సింగ్ పోటీలకు అఫ్రిన్ వెళ్లబోతుందని అశోక్‌కుమార్ తెలిపారు.అఫ్రిన్ విజయంతో ఎల్కతుర్తి వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఆమె జాతీయ స్థాయిలో కూడా బంగారు పతకం సాధించాలని ఆకాంక్షించారు.

# గులాబీ గూటికీ తాటికాయల వెంకట స్వామి


**వేలేరు,అక్టోబర్23(తెలంగాణ ముచ్చట్లు):** వేలేరు మండల కేంద్రానికి చెందిన తాటికాయల వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా పార్టీ నాయకులు తాటికాయల వెంకటస్వామి చేరికతో బిఆర్ఎస్



బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. వేలేరు మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మారబోయిన రాజు గౌడ్, అదరి వెంకన్న, గ్రామ కన్వీనర్ సూత్రపు సంపత్, ఎండి ఫారుక్, ఇట్టబోయిన సంపత్, బొల్లం ప్రభాకర్, కొయ్యడ చిరంజీవి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పోచారం ఐటీ కారిడార్‌లో కాల్పుల కలకలం

## గౌ రక్షక్‌పై దాడి... పశువుల వ్యాపారంలో వివాదమే కారణం



**హైదరాబాద్, అక్టోబర్ 23, 2025 :**

హైదరాబాద్ శివార్లలోని ఘట్‌కేసర్ సమీపంలో ఉన్న పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యానంపేట ప్రాంతంలో బుధవారం సాయంత్రం (అక్టోబర్ 22) కాల్పుల కలకలం రేగింది. బిడ్ల ప్రశాంత్ కుమార్ అలియాస్ సోనూ సింగ్ (28) అనే 'గౌ రక్షక్ దళ్' కార్యకర్తపై కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రాథమిక విచారణలో ఈ దాడికి ముఖ్య కారణం పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన వివాదం మరియు డబ్బు డిమాండ్ అని రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయం వెల్లడిరచింది. పశువుల వ్యాపారి అయిన ప్రధాన నిందితుడు మహ్మద్ ఇబ్రహీం ఖురేషీ, సోనూ సింగ్ కారణంగా తన వ్యాపారంలో సుమారు రూ. 1 కోటి నష్టపోయానని ఆరోపించాడు. తన వ్యాపారానికి అడ్డు చెప్పకుండా ఉండాలంటే, రూ. 5 లక్షలు ఇవ్వాలని సోనూ సింగ్ డిమాండ్ చేయడంతో ఈ వివాదం మరింత తీవ్రమైందని పోలీసులు తెలిపారు.
బుధవారం సాయంత్రం, ఒక మధ్యవర్తి ద్వారా ఇబ్రహీం, సోనూ సింగ్‌ను మాట్లాడటానికి పిలిచాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం తీవ్రమవడంతో, ఇబ్రహీం తన కారులో నుంచి దేశవాళీ పిస్టల్‌ను తీసి సోనూ సింగ్‌పై కాల్పులు జరిపాడు. బుల్లెట్ సోనూ సింగ్ ఛాతీకి తగలడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించి, బాధితుడిని చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.
వైద్యులు అత్యవసర శస్త్రచికిత్స చేసి బుల్లెట్‌ను తొలగించారు, ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సమాచారం.
ఈ ఘటన జరిగిన పన్నెండు గంటల్లోపే రాచకొండ పోలీసులు వేగంగా స్పందించారు. ప్రధాన నిందితుడు మహ్మద్ ఇబ్రహీం ఖురేషీ సహా మొత్తం ముగ్గురిని (కురువ శ్రీనివాస్, హసన్ బిన్ మోసిన్) అరెస్టు చేశారు. నిందితుల నుంచి దాడికి ఉపయోగించిన దేశవాళీ పిస్టల్, కారు, మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడు మహ్మద్ హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో రైతుపై 'హింస' ఆరోపణలు

## ఎస్పీ విచారణకు హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 23,(తెలంగాణ ముచ్చట్లు)

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఒక రైతును అక్రమంగా నిర్బంధించి, చిత్రహింసలకు గురిచేశారనే తీవ్ర ఆరోపణలపై తెలంగాణ హైకోర్టు దృష్టి సారించింది. కస్టడీలో హింసకు పాల్పడ్డారనే ఆరోపణలపై నాగర్‌కర్నూల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) తక్షణమే విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ములాచింతలపల్లి గ్రామానికి చెందిన రైతు చిరుమణి బాలరాజు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ఈ ఆదేశాలు జారీ చేశారు. బాలరాజు సెప్టెంబర్ 13న తన భూమిపై గ్రావెల్, రాళ్లు అక్రమంగా డంప్ చేసినందుకు గాను, గోడా కుర్మయ్య అనే వ్యక్తిపై ఫిర్యాదు చేయడానికి సెప్టెంబర్ 17న కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే,



ఫిర్యాదు స్వీకరించి చర్యలు తీసుకోవాల్సింది పోయి, పోలీస్ స్టేషన్‌లో ఉన్న సబ్‌ఇన్స్పెక్టర్ (ఎస్.ఐ) రిషికేష్, ఇద్దరు కానిస్టేబుళ్లు (జయరాజు, గౌస్) తనను అక్రమంగా నిర్బంధించారని బాలరాజు ఆరోపించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నాలుగు గంటల పాటు తనను తోలు బెల్టులు, లాఠీలతో అమానుషంగా కొట్టారని, ఇది రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనే కాకుండా, హత్యాయత్నమేనని ఆయన కోర్టుకు తెలిపారు.

ఈ తీవ్ర ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఈ సంఘటనపై నాగర్‌కర్నూల్ ఎస్పీ వెంటనే సమగ్ర విచారణ నిర్వహించాలని ఆదేశించింది. పోలీసుల తీరుపై విచారణ నివేదికతో పాటు, సెప్టెంబర్ 17న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీస్ స్టేషన్‌లో రికార్డయిన సీసీటీవీ ఫుటేజీని భద్రపరిచి, కోర్టుకు సమర్పించాలని ఎస్పీని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 6కు వాయిదా వేసిన హైకోర్టు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డీజీపీ, నాగర్‌కర్నూల్ ఎస్పీ, కొల్లాపూర్ ఎస్.హెచ్.ఓ.లకు నోటీసులు జారీ చేసింది.

# మహాకూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్ ఖరారు!



బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రతిపక్ష మహాకూటమిలో నెలకొన్న అనిశ్చితికి తెరపడిరది. కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్‌ను అధికారికంగా ప్రకటించడానికి కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నీ అంగీకరించాయి. ఈరోజు మధ్యాహ్నం పాట్నాలో జరగనున్న మీడియా సమావేశంలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది. ''చలో బీహార్, బద్లేం బీహార్'' (పదండి బీహార్, మారుద్దాం బీహార్) అనే నినాదంతో తేజస్వి నేతృత్వంలో కూటమి ప్రచారాన్ని ప్రారంభించనుంది. యాదవ (14 శాతం), ముస్లిం (18 శాతం) వర్గాల ఓట్లను పూర్తిగా ఏకం చేయాలనే వ్యూహంలో భాగంగానే తేజస్విని బలంగా సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు మొగ్గు చూపినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే, ఈ కీలక పరిణామం నేపథ్యంలోనే కూటమి ప్రెస్ మీట్ పోస్టర్లలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫొటో మాయమవడం రాజకీయంగా కలకలం రేపింది. ఈ అంశాన్ని లేవనెత్తిన బీజేపీ నేతలు, మహాకూటమిలో కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం గౌరవం లేదని ఎద్దేవా చేశారు.


మరోవైపు, నామినేషన్ల ఉపసంహరణకు నేడే చివరి రోజు అయినప్పటికీ, సీట్ల పంపకాలపై దాదాపు డజను స్థానాల్లో కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ ప్రయత్నిస్తున్నారు. మొత్తంమీద, తేజస్వి యాదవ్ సీఎం అభ్యర్థిగా ఖరారు కావడంతో బీహార్ ఎన్నికల రాజకీయం మరింత వేడెక్కింది.

# ముంబైలో భారీ అగ్నిప్రమాదం

## వాణిజ్య భవనంలో చిక్కుకున్న పలువురు.. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింపు

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. జోగేశ్వరి వెస్ట్ ఏరియాలో ఉన్న జేఎంఎస్ బిజినెస్ సెంటర్ అనే వాణిజ్య భవనంలో ఒక్కసారిగా మంటలు పెద్ద ఎత్తున ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అగ్నిప్రమాదం కారణంగా భవనం పై అంతస్తులో పలువురు చిక్కుకుపోయినట్లు సమాచారం. వారిని సురక్షితంగా కిందకు తీసుకురావడానికి రెస్క్యూ టీమ్స్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నాయి.

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.



# విదేశీ నిపుణులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్రం నూతన ప్రణాళిక

ఉన్నత విద్య మరియు వృత్తి నిపుణులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న కఠిన విధానాల నేపథ్యంలో, విదేశాల్లో స్థిరపడిన భారతీయ పరిశోధకులు, విద్యా నిపుణులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. దేశీయ పరిశోధన మరియు సృజనాత్మక రంగాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో ఈ తరహా ప్రయత్నాలకు విధానపరమైన జాప్యం, ఇతర అనిశ్చిత పరిస్థితులు అడ్డుపడగా, అమెరికాలో ఇటీవల ఏర్పడిన అనిశ్చిత పరిణామాల నేపథ్యంలో మోదీ సర్కారు ఈ ప్రణాళికను తిరిగి పరిశీలిస్తోంది.

ప్రధానంగా పరిశోధనలు లేదా బోధన కోసం నిర్దిష్ట కాలం పాటు భారత్‌లో గడిపేందుకు సిద్ధంగా ఉన్న ప్రవాస భారతీయులను , భారత సంతతి నిపుణులను తిరిగి తీసుకురావడానికి కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు విద్య, శాస్త్ర సాంకేతిక శాఖలతో సంప్రదించి ఒక సమగ్ర పథకాన్ని రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇందులో భాగంగా, ఐఐటీల వంటి దేశంలోని ప్రతిష్ఠాత్మక సంస్థల్లో వారికి ఆకర్షణీయమైన ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

ప్రస్తుతం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ విజిటింగ్ అడ్వాన్స్‌డ్ జాయింట్ రిసెర్చ్ ఫ్యాకల్టీ స్కీమ్‌ను నిర్వహిస్తోంది. ఈ పథకం ద్వారా విదేశీ శాస్త్రవేత్తలు భారతీయ ప్రభుత్వ సంస్థలు, యూనివర్సిటీల్లో నిర్దిష్ట కాలం పాటు పనిచేసే అవకాశం కల్పిస్తున్నారు. అలాగే, రామానుజం ఫెలోషిప్ కూడా విదేశాల్లో నివసిస్తున్న భారతీయ పరిశోధకులకు ఇండియాలోని యూనివర్సిటీల్లో పనిచేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఈ పథకాలకు మరింత బలం చేకూర్చేలా, సుదీర్ఘకాలం ఇక్కడే ఉండేలా నిపుణులను ఆకర్షించేందుకు నూతన పథకం ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# పాట్నా విమానంలో సాంకేతిక సమస్య..




## ఢిల్లీకి సురక్షిత దారి మళ్లింపు

విమానాల్లో తరచూ తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. తాజాగా బీహార్ రాజధాని పాట్నా వెళ్తున్న స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. స్పైస్‌జెట్‌కు చెందిన బోయింగ్ 737 8%విమానం ఈరోజు ఉదయం 9:41 గంటల సమయంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ నుంచి పాట్నాకు బయల్దేరింది. అయితే, విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్ టెక్నికల్ లోపాన్ని గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని ఢిల్లీ ఏటీసీకి (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్) తెలియజేశారు. ఎయిర్‌పోర్ట్ అధికారుల సూచనల మేరకు పైలట్ చాకచక్యంగా వ్యవహరించి విమానాన్ని తిరిగి ఢిల్లీకి మళ్లించారు.

విమానం సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు, ఎయిర్‌పోర్ట్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురైనప్పటికీ, సురక్షిత ల్యాండిరగ్‌తో ఉపశమనం పొందారు. ప్రస్తుతం టెక్నికల్ సిబ్బంది విమానంలోని లోపాన్ని గుర్తించేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.

# మార్కెట్ ఉత్సాహం: మెరుగైన ప్రదర్శనలో బడా కంపెనీలు!

భారతీయ స్టాక్ మార్కెట్లు ప్రస్తుతం బలంగా, ఉత్సాహభరితమైన ట్రెండ్‌లో కొనసాగుతున్నాయి. ముఖ్యంగా పెద్ద కంపెనీలు (లార్జ్‌క్యాప్) అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాయి. మార్కెట్ యొక్క ఈ పటిష్టతకు ప్రధాన కారణం, రంగాల వారీగా అగ్రగామి సంస్థలు చూపిన సానుకూల ఫలితాలు. ఉదాహరణకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ మరియు భారతి ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ సంస్థల షేర్లు హెచ్చుతగ్గులలోనూ ముందు నిలబడటం మార్కెట్ యొక్క మొత్తం బలాన్ని సూచిస్తోంది. ఈ బడా కంపెనీల ప్రదర్శన, మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలోపేతం చేస్తూ, పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంచుతోంది.

విదేశీ పెట్టుబడులు: పెరిగిన సానుకూలత

మార్కెట్ యొక్క ఈ బలమైన వృద్ధికి మరో కీలక అంశం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల ప్రవాహం. నుండి వస్తున్న పెట్టుబడి ప్రవాహాల విషయంలో మంచి సద్భావన (పాజిటివ్ సెంటిమెంట్) కనిపిస్తోంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు కొంత అనిశ్చితిలో ఉన్నప్పటికీ, భారతీయ మార్కెట్ల స్థిరత్వం మరియు వృద్ధి సామర్థ్యంపై విదేశీ సంస్థలు నమ్మకం ఉంచుతున్నాయి. ఈ విదేశీ నిధుల (ఫండ్ ఫ్లోస్) ప్రవాహం పెరగడం అనేది భారతీయ ఆర్థిక వ్యవస్థ యొక్క దీర్ఘకాలిక వృద్ధి దృక్పథాన్ని బలోపేతం చేస్తుంది.

రంగాలు జోష్: ఫైనాన్షియల్స్, వినియోగదారుల వర్గాలు దూకుడు

ఈ బలమైన మార్కెట్ ట్రెండ్‌లో, కొన్ని రంగాలు అత్యంత మెరుగైన పనితీరును కనబరుస్తున్నాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్స్ (బ్యాంకింగ్ మరియు ఆర్థిక సేవలు) మరియు వినియోగదారుల వర్గాలు దూకుడుగా ఉన్నాయి. ఫైనాన్షియల్ రంగం యొక్క మంచి పనితీరు, ఆర్థిక వ్యవస్థలో రుణాల పెరుగుదలకు మరియు బ్యాంకుల్లో స్థిరత్వానికి సంకేతం. అదేవిధంగా, వినియోగదారుల వర్గాలు బాగా పనిచేయడం అనేది దేశంలో డిమాండ్ పెరగడానికి, ప్రజల కొనుగోలు శక్తి మెరుగుపడటానికి నిదర్శనం. ఈ రెండు రంగాలు మార్కెట్‌కు మద్దతు ఇస్తూ, సూచీలను (ఇండెక్స్‌లను) పైకి నడిపించడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి.

# భారతీయ ఆటోమొబైల్ విప్లవానికి నాయకత్వం!

### ఈవీ మార్కెట్‌లో సంచలనం: స్వదేశీ తయారీకి హారియర్ ఈవీ ప్రతీక




భారతీయ ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) మార్కెట్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కీలక సమయంలో, అగ్రగామి దేశీయ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ విడుదల చేసిన టాటా హారియర్ ఈవీ ఒక సంచలనం సృష్టిస్తోంది. 2025లో మార్కెట్‌లోకి ప్రవేశించిన ఈ ఎలక్ట్రిక్ కారు, కేవలం ఒక మోడల్‌గా కాకుండా, భారతదేశపు తయారీ సామర్థ్యానికి (మేడ్ ఇన్ ఇండియా) ఒక గట్టి ప్రతీకగా నిలుస్తోంది. ఇంధన ధరల పెరుగుదల మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో పెరుగుతున్న అవగాహన కారణంగా, హారియర్ ఈవీ ప్రస్తుతం ఈవీ విభాగంలో అత్యధికంగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే సాంప్రదాయ వాహన విభాగంలో తనదైన ముద్ర వేసిన హారియర్, ఇప్పుడు ఎలక్ట్రిక్ రూపంలో అత్యాధునిక డిజైన్, శక్తివంతమైన పనితీరు మరియు భద్రతను మేళవించి, దేశీయంగా ఉత్పత్తి అవుతున్న వాహనాలలో ప్రముఖ స్థానంలో నిలిచింది.

టెక్నాలజీ అద్భుతం: శక్తివంతమైన బ్యాటరీ సామర్థ్యం, ఆధునిక ఫీచర్లు

టాటా హారియర్ ఈవీ రూపకల్పనలో అత్యాధునిక సాంకేతికతను జోడిరచారు. ఈ వాహనం యొక్క ప్రధాన ఆకర్షణ దాని శక్తివంతమైన బ్యాటరీ సామర్థ్యం. ఒకేసారి ఛార్జింగ్ చేస్తే సుదూర ప్రయాణం చేయగలిగే సామర్థ్యం ఉండటం వినియోగదారులను ఎంతగానో ఆకర్షిస్తోంది. సులభమైన, వేగవంతమైన ఛార్జింగ్ వ్యవస్థలు, సమర్థవంతమైన బ్యాటరీ నిర్వహణ వ్యవస్థ ఈ కారు పనితీరును అసాధారణంగా పెంచుతున్నాయి. అంతేకాక, ఈ కారులో పొందుపరిచిన అధునాతన ఫీచర్లు మరియు అదనపు స్మార్ట్ టెక్నాలజీ డ్రైవింగ్ అనుభవాన్ని పూర్తిగా కొత్త స్థాయికి తీసుకువెళ్లాయి. ప్రయాణ సమయంలో మెరుగైన కనెక్టివిటీ, డ్రైవర్ సహాయక వ్యవస్థలు మరియు అత్యాధునిక ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌లు వంటివి డ్రైవింగ్‌ను మరింత సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చి, ఈవీ మార్కెట్‌లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్నాయి.

మార్కెట్ పోకడలు: పోటీలో హారియర్ ఈవీ స్థానంభారతీయ మార్కెట్‌లో ఇప్పటికే వివిధ కంపెనీల ఈవీలు అందుబాటులో ఉన్నప్పటికీ, టాటా హారియర్ ఈవీ తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. ఎస్‌యూవీ విభాగంలో టాటా మోటార్స్‌కు ఉన్న తిరుగులేని నమ్మకం, బలమైన సేవా నెట్‌వర్క్ ఈ కొత్త ఎలక్ట్రిక్ మోడల్‌కు కూడా అండగా నిలుస్తున్నాయి. పెద్ద కారు, మంచి పనితీరు, అధిక మైలేజీ కోరుకునే వినియోగదారులకు హారియర్ ఈవీ ఒక అద్భుతమైన ఎంపికగా మారింది. ఈ వాహనం విడుదల, ఇతర అంతర్జాతీయ, దేశీయ తయారీ సంస్థలకు గట్టి పోటీని ఇస్తూ, భారతీయ ఈవీ మార్కెట్ భవిష్యత్తును మరింత ఉజ్వలంగా మార్చుతోంది. హారియర్ ఈవీ యొక్క దీర్ఘకాలిక విజయం, భవిష్యత్తులో టాటా మోటార్స్ నుండి మరిన్ని శక్తివంతమైన ఎలక్ట్రిక్ వాహనాలు వస్తాయనే నమ్మకాన్ని కల్పిస్తోంది.

# ఈ జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగితే..

ప్రస్తుతం అనేక మందిని ఇబ్బందిపెడుతున్న ఆరోగ్య సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. థైరాయిడ్ హార్మోన్ అసమతుల్యత వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్య. దీంతో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. మందులతో పాటు థైరాయిడ్ సమస్యలతో బాధపడే వారు కొన్ని హోం రెమిడీస్ పాటిస్తే అద్భుత ప్రయోజనం ఉంటుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంట్లోనే తయారు చేసుకునే ఇలాంటి పానీయాలు థైరాయిడ్ బాధితులకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయి. అలాంటి ఆరోగ్యకర డ్రింక్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం..

క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్: థైరాయిడ్ బాధితులకు క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ తీసుకోవడం మంచిది. మజ్జిగలో ఫైటోన్యూట్రియెంట్స్, లైకోపీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అలాగే ఈ డ్రింక్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. థైరాయిడ్ చికిత్స కోసం తాజా క్యారెట్, బీట్‌రూట్ జ్యూస్ క్రమం తప్పకుండా చేసుకుని తాగటం చాలా మంచిది.మజ్జిగ..: రోజువారీ ఆహారంలో మజ్జిగను తప్పని సరిగా చేర్చుకోవటం కూడా థైరాయిడ్ బాధితులకు మంచి ఫలితాలు ఇస్తుంది. . మజ్జిగ గట్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. హైపోథైరాయిడిజంలో మంటను తగ్గిస్తుంది. ఎందుకంటే మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్..: ఒక గ్లాసు నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ ను వేసి బాగా కలుపుకుని తాగాలి. ఆల్కలీన్ స్వభావం కలిగిన ఈ పానీయం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. అలాగే మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది థైరాయిడ్ హార్మోన్ స్రావాన్ని కూడా నియంత్రిస్తుంది.

బాదం పాలు..: బాదం పాలు శరీరంలో మంటను తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. పాలు లేదా పాల ఉత్పత్తులకు అలెర్జీ ఉన్నవారు బాదం పాలు తాగవచ్చు. స్మూతీస్ కాకుండా, మీరు టీ, కాఫీ, బాదం పాలను తాగితే మంచిది. పసుపు పాలు..: పాలు, పసుపు కలిపి తాగటం థైరాయిడ్ బాధితులకు మంచి ఉపశమనం అంటున్నారు నిపుణులు. వేడి పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగాలి. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. అంతేకాకుండా, పసుపులో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ డ్రింక్ పోషక విలువలను పెంచుతుంది. థైరాయిడ్ సమస్యలకు పసుపు పాలు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది. అశ్వగంధ, శతావరి..: అశ్వగంధ, శతావరి థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీ రోజువారీ ఆహారంలో ఈ రెండు మూలికలతో చేసిన టీని చేర్చుకోవటం మంచిది. కావాలంటే మీరు గ్రీన్ టీ కూడా తాగవచ్చు. మీరు ఖాళీ కడుపుతో హెర్బల్ టీ తాగితే మీరు ప్రయోజనాలను పొందుతారు. ఆకు కూరలతొ జ్యూస్: బచ్చలికూర, కొత్తిమీర, పుదీనా వంటి ఆకుపచ్చటి కూరగాయలతో చేసిన జ్యూస్‌లను క్రమం తప్పకుండా తాగుతూ ఉంటే.. థైరాయిడ్ సమస్యకు మంచి ఉపశమనం లభిస్తుంది. పచ్చటి ఆకు కూరల రసంలో వైద్యం చేసే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. దీంతో పాటు దోసకాయ లేదా నిమ్మరసం కూడా తాగొచ్చు.



## తామర గింజల అద్భుత ప్రయోజనాలు..!



పూల్ మఖానాను ఎక్కువగా తామర విత్తనాలని కూడా పిలుస్తూ ఉంటారు. చాలామందికి వీటి యొక్క ఆరోగ్య ప్రయోజనాలు తెలియవు ఇవి ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ఆరోగ్య ప్రయోజనాలు అంతకుమించి ఉంటాయి.. డయాబెటిస్, జీర్ణ వ్యవస్థలు, ఒత్తిడి వంటి ఆరోగ్య సమస్యల నుంచి కూడా బయటపడవచ్చు..పూల్ మఖానాను తీసుకోవడం వల్ల లభించే అటువంటి ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు ఒకసారి మనం తెలుసుకుందాం..పూల్ మఖానాను షుగర్ పేషెంట్లు తినడం వల్ల చాలా ఉపయోగం ఉంది. ఇందులో ఎక్కువగా గ్లైసి మిక్ ఇండెక్స్ కూడా కలిగే ఉంటుంది. దీని వల్ల షుగర్ పేషంట్ల రక్తంలోని సుగర్స్ లెవ్వాల్ ను కూడా పెరగకుండా అడ్డుపడతాయి. అంతేకాకుండా ఇది ఎక్కువగా జీర్ణం అవ్వడం కూడా జరుగుతుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది.పూల్ మఖానాను అధిక శాతం ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరచడంలో చాలా సహాయపడుతుంది.. అలాగే మల బద్ధకం అజీర్ణం అసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. శరీరంలో ఉండే వాపు నొప్పిని కూడా తగ్గించేలా చేస్తాయి. గుండె జబ్బులు ఇతరత్న దీర్ఘకాలిక వ్యాధులను కూడా తగ్గించడానికి ఉపయోగపడుతుంది. పూల్ మఖానాను ఇన్సులిన్ నిరోధకను కూడా తగ్గిస్తుంది. అలాగే సంతాన ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే పొటాషియం రక్తపోటును సైతం తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఈ తామర గింజలలో క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల ఎక్కువగా కడుపు నిండినట్టుగా అనిపిస్తుంది దీనివల్ల బరువు కూడా తగ్గు అవకాశం ఎక్కువగా ఉంటుంది. పూల్ మఖానాను ప్రోటీన్, ఫైబర్ ,ఐరన్ ,మెగ్నీషియం వంటివి పుష్కలంగా లభిస్తాయి.. వీటిని కనీసం 20 నిమిషాలు నానబెట్టి.. ఫ్రై కాని కూర కాని చేసుకొని తినవచ్చు. అయితే ఇందులోకి నిమ్మరసం కొత్తిమీర కలుపు తినడం వల్ల మరింత లాభాలు ఉంటాయి.పూల్ మఖానాను మార్కెట్లో ఎక్కడైనా సరే ఇవి దొరుకుతాయి.

## మైదా పిండి ఆరోగ్యానికి హానికరమా?



గోధుమలను పాలిష్ చేసి మరలో వేస్తే మైదా పిండి తయారవుతుంది. గోధుమలపై ఉండే పొరను తీసేస్తారు. దీంతో లోపల మృదువైన పిండి అనేది ఉంటుంది. అదే మైదా పిండి.ఈ పిండిలో అసలు ఎలాంటి పోషకాలు ఉండవు. చాలా మైదా పిండి హానికరం అని తెలీకుండా దీనిని ఎక్కువగా వాడుతూ ఉంటారు.ఎందుకంటే గోధుమ పిండి కన్నా మైదా పిండి చాలా తక్కువ ధరకే లభిస్తుంది. అందుకనే హోటల్స్‌లో ఇంకా ఇంట్లో పూరీల తయారీలో దీన్నే ఎక్కువగా వాడుతారు. అలాగే దీంతో బొండాలను కూడా వేస్తారు. ఇంకా దీంతో పాటు గారెలు, ఇడ్లీల తయారీ లోనూ కొందరు మైదాను వాడుతారు. ఇలా మైదా వాడకం ఎక్కువైపోయింది. కానీ దీంతో చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్న విషయాన్ని మాత్రం చాలా మంది ఆలోచించడం లేదు.నిజానికి ఈ మైదా పిండి అనేది ఒక వ్యర్థ పదార్థం. ఇందులో అసలు కెమికల్స్ తప్ప ఏమీ ఉండవు. అందువల్ల దీన్ని తింటే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగకపోగా అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. ముఖ్యంగా క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే చాన్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. మైదా పిండి తయారీలో వాడే బ్రోమేట్ వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకనే బ్రోమేట్‌ను నిషేధించారు. ఇక చాలా కీటకాలు కూడా మైదాను తిన్న వెంటనే చనిపోతాయి. దానికి కారణం అందులో ఉండే కెమికల్సే. దీన్ని బట్టి మైదా ఎంత ప్రమాదకరమైనదో మీకు ఇట్టే అర్థమవుతుంది. ఇక మైదా పిండితో నీళ్లు కలిపి పోస్టర్లు అంటించేందుకు తప్ప అది ఎందుకూ పనికిరాదు. దీంతో చాలా మంది రవ్వ దోశలు, పరోటా, రుమాలీ రోటీ, కేకులు, కాజా, జిలేబీ, హల్వా వంటి అనేక స్వీట్లు చేస్తారు. కనుక ఇకపై మైదా పిండి వాడకండి.మైదా పిండిని తింటే ఎలాంటి పోషకాలు లభించవు. పైగా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇక మైదా పిండిని తెల్లగా చేసేందుకు దానికి అజోడికార్బోనోమైడ్, క్లోరీన్ గ్యాస్, బెంజోల్ పెరాక్సైడ్ వంటి రసాయనాలను కలుపుతారు. చివర్లో పొటాషియం బ్రోమేట్‌ను కలుపుతారు. దీంతో మైదా పిండి చాలా తెల్లగా, మెత్తగా, మృదువుగా తయారవుతుంది.

# రాత్రిళ్ళు చిటికెలో నిద్ర పట్టే టిప్స్?

తగినంత నిద్ర రాకపోతే అనేక తీవ్రమైన వ్యాధుల బారిన పడవచ్చు, కాబట్టి ప్రతి రోజూ తగినంత మంచి నిద్ర పొందడం చాలా ముఖ్యం.మీకు రాత్రిపూట సరిగ్గా నిద్ర పోకపోతే నువ్వుల నూనె లేదా కొబ్బరినూనెతో అరికాళ్లకు మసాజ్ చేయండి. ఇది నిద్రలేమి సమస్య నుండి మీకు ఉపశమనం కలిగించడమే కాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది .ఇంకా మీ మానసిక స్థితిని పెంచుతుంది.పడుకునే ముందు మంచం మీద బలాసనం చేయవచ్చు, ఇది మనస్సును రిలాక్స్ చేస్తుంది. ఇది కాకుండా, మంచం మీద శ్వాస తీసుకోండి. ఈ యోగాసనంలో, చేతులు మరియు కాళ్ళు పూర్తిగా వదులుగా ఉంచబడతాయి మరియు శరీరం పూర్తిగా రిలాక్స్డ్ భంగిమలో ఉంటుంది. నిద్రవేళకు ముందు కొంతసేపు ధ్యానం చేయడం కూడా ప్రయోజనకరం. ఆహారం తిన్న



తర్వాత కొంత సమయం వరకు మీరు వజ్రాసనం చేయవచ్చు, ఎందుకంటే కొన్నిసార్లు ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. ప్రతిరోజూ ఉదయం సూర్య నమస్కారం చేయడం అలవాటు చేసుకోండి. ఇది మిమ్మల్ని పూర్తిగా ఫిట్‌గా ఇంకా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది శరీరంలో కార్టిసాల్ ఇంకా మెలటోనిన్ ఉత్పత్తిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, ఇది నిద్రలేమి సమస్య నుండి బయటపడటానికి సహాయపడుతుంది.అలాగే మంచి నిద్ర కోసం మీరు ఉదయం అశ్వగంధ టీని త్రాగవచ్చు, రాత్రి చామంతి టీ తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ హెర్బల్ టీ మెలటోనిన్ (నిద్రకు అవసరమైన హార్మోన్) ను పెంచుతుంది అలాగే ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్‌ను తగ్గిస్తుంది. ఇది మీకు ప్రశాంతంగా నిద్రపోవడానికి సహాయపడుతుంది.రాత్రి ఫోన్‌ని ఉపయోగించడం అలవాటు చేసుకుంటే, అది మీ నిద్ర తీరుకు భంగం కలిగిస్తుంది. కొన్నిసార్లు మీరు మీ ఫోన్‌ని పక్కన పెట్టిన తర్వాత కూడా నిద్రపోలేరు, ఎందుకంటే స్క్రీన్ నుండి వెలువడే కాంతి మెలటోనిన్ హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది, ఇది నిద్రలేమికి కారణమవుతుంది. రాత్రి నిద్రించడానికి 1 లేదా 2 గంటల ముందు మీ ఫోన్ లేదా కంప్యూటర్‌ని దూరంగా ఉంచండి. స్క్రీన్ టైమింగ్ ఖచ్చితంగా తక్కువగా ఉండేలా ప్రయత్నించండి.

# అనారోగ్య సమస్యలకు తిండే కారణం..

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఎవరూ ఆరోగ్యంపై పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. కొందరు వర్క్ బిజీలో పడి, మరికొందరు అతి బద్ధకం మూలంగా సరైన ఫుడ్ కూడా తీసుకోవడం లేదు. మెజార్టీ పీపుల్ ఎక్కువగా జంక్ ఫుడ్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రమాదం అని తెలిసినా తప్పక లాగించేస్తున్నారు. ఈ క్రమంలోనే అనేక అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. భారతీయుల అనారోగ్యాలకు ప్రధాన కారణం తీసుకునే నాణ్యతలేని ఆహారమే కారణమని నిపుణులు ఇప్పటికే అనేక సందర్భాల్లో చెప్పారు.. చెబుతున్నారు కూడా. తాజాగా భారతీయుల కోసం కొత్త ఆహార నియమావళిని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్(ఎన్ఐఎన్) ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రజల ఆహారం, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించింది.



శారీరక శ్రమ వల్ల గుండెజబ్బులు, బీపీ ముప్పు భారీగా తగ్గడంతో పాటు షుగర్ కూడా కంట్రోల్ ఉండటమే కాకుండా 80 శాతం వరకు తగ్గుతుందని తెలిపింది. అకాల మరణాల ముప్పునూ తగ్గిస్తుందని పేర్కొంది. వంటల్లో నూనెల వినియోగాన్ని తగ్గించాలని, నూనెగింజలు, నట్స్, సీఫుడ్ ద్వారా శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్‌ను పొందాలని సూచించింది. నాణ్యతలేని ఫుడ్ తీసుకోవడం వల్ల విపరీతంగా పొట్ట పెరగటం, ఆయాసం రావడం, కంటిచూపు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించింది. ముఖ్యంగా చక్కెర కలిపిన డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని తెలిపింది. ఫుడ్ లిమిటెడ్‌గా తీసుకోవాలని.. ధాన్యాలు, మిల్లెట్స్, మాంసం, కూరగాయలు, పండ్లు, పాలు, నట్స్ ఎక్కువగా ఉపయోగించాలని పేర్కొంది. శరీరానికి ఇచ్చే మొత్తం క్యాలరీల్లో చక్కెర ద్వారా అందేవి 5 శాతానికి మించొద్దని, కొవ్వు ద్వారా 30 శాతానికి మించొద్దని హెచ్చరించింది. శరీరం బలంగా తయారు కావడానికి ప్రొటీన్ పౌడర్లు ఎక్కువగా తీసుకోవద్దని.. అది చాలా ప్రమాదమని పేర్కొంది. వీటి వల్ల కిడ్నీలకూ ముప్పు ఉంటుందని తెలిపింది. మన వ్యాధుల భారంలో 56 తిండే మూలం అన్నారు.

# భోజనం చేశాక ఈ డ్రింక్ తాగితే చాలు..

ఈరోజుల్లో ఆరోగ్యం పై జనాలకు శ్రద్ధ పెరుగుతుంది.. ఆరోగ్యంగా ఉండాలని ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ముఖ్యంగా బరువు తగ్గాలని ప్రయత్నాలు చేసేవారు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నారు.. బరువు తగ్గడం అనేది అంత సులువైనది కాదు.. చాలా కష్టపడాలని చెబుతున్నారు.. అయితే ఈ జ్యూస్ ను తాగడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు.. మరి ఆలస్యం ఎందుకు ఆ జ్యూస్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. అధిక బరువును ఆరోగ్యకరమైన రీతిలోనే తగ్గించుకోవాలి. అప్పుడే ఎటువంటి సమస్యలు లేకుండా బరువు తగ్గవచ్చు.. బరువును తగ్గించడంలో నల్ల ద్రాక్షాలు బాగా ఉపయోగ పడతాయని చెబుతు



న్నారు. యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. శరీరానికి కీలకమైన విటమిన్లు, మినరల్స్ తో పాటుగా రోగ నిరోధక శక్తిని సైతం ఇస్తాయి. బరువు తగ్గేందుకు కూడా ద్రాక్ష దోహదం చేస్తుంది.. భోజనం చేసిన తర్వాత ఈ జ్యూస్ ను తాగితే ఖచ్చితంగా బరువు తగ్గుతారట.. ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. ముందుగా ద్రాక్షాలను కడిగి శుభ్రం చేసి పక్కన పెట్టుకోవాలి.. ద్రాక్ష గుజ్జు, ఒక స్పూన్ తేనె, ఒక కప్పు నీటిని పోసి మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. అంతే మ్యాజిక్ డ్రింక్ రెడీ. భోజనం చేసిన 20 నిమిషాల తర్వాత తాగాలి.. రక్తంలో కొలెస్ట్రాల్ ను త్వరగా తగ్గిస్తుంది.. బరువు తగ్గటమే కాకుండా సీజనల్ గా వచ్చే అన్ని రకాల సమస్యలను తగ్గిస్తుంది. కాబట్టి ఈ చలికాలంలో వచ్చే అన్ని రకాల సమస్యలను తగ్గించుకోవటానికి నల్ల ద్రాక్ష జ్యూస్ చాలా అద్భుతంగా పనిచేస్తుంది.. జుట్టు రాలే సమస్యలు త్వరగా తగ్గిపోతాయి..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల.. ప్రమాదంలో "బీఏఎస్" విద్యార్థుల భవిష్యత్తు!

నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, దళిత, గిరిజన కుటుంబాల్లో జ్ఞాన జ్యోతులు నింపే లక్ష్యంతో 1990లో తెలంగాణ ప్రభుత్వం 'బెస్ట్ అవైలబుల్ స్కూల్స్' (బీఏఎస్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రాష్ట్రంలోని అత్యుత్తమ ప్రైవేటు రెసిడెన్షియల్, సెమీరెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను ఎంపిక చేసి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖలు లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తాయి. ఎంపికైన విద్యార్థుల ఫీజులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది.

అయితే, ప్రస్తుతం ఈ పథకం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. 200 బీఏఎస్ పాఠశాలల్లో 25,000 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారు. కానీ, ఈ పాఠశాలలకు ప్రభుత్వం రూ.180 కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో, పాఠశాల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయి. అనేకసార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతో, యాజమాన్యాలు విద్యార్థులను పాఠశాలలకు అనుమతించకుండా గేటు వద్దే నిలువరిస్తున్నాయి. దీంతో చిన్నారులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కి ధర్నాలు, రాస్తారోకోలతో తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సభ్య సమాజం వారిపట్ల సానుభూతి చూపుతున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోకపోవడం విచారకరం.

కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని విస్తరించి, 80 పాఠశాలల నుంచి 200 పాఠశాలలకు పెంచి, లబ్ధిదారుల సంఖ్యను 8,000 నుంచి 25,000కి ఉన్నతీకరించింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఈ పథకం నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. బకాయిలు చెల్లించకపోవడంతో పాఠశాలలు నిర్వహణ భారంతో సతమతమవుతున్నాయి. ఫలితంగా, విద్యా వ్యవస్థ కుప్పకూలే ప్రమాదం ఏర్పడింది. ఈ విషమ పరిస్థితిలో ప్రభుత్వం వెంటనే స్పందించి, బకాయిలను విడుదల చేసి, బీఏఎస్ పథకాన్ని పునరుద్ధరించాలి. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును కాపాడటం ప్రభుత్వ బాధ్యత. ఇకనైనా మేల్కొని, ఈ పథకానికి ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థుల జీవన జ్యోతిని వెలిగించాలని కోరుతున్నాం.



- ఏనుగుల రాకేష్ రెడ్డి
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

# ఢిల్లీలో భారీ ఎన్‌కౌంటర్

## బీహార్ సిగ్మా గ్యాంగ్‌కు చెందిన నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్ల మృతి

దేశ రాజధాని ఢిల్లీలో ఈ తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏదైనా పెద్ద కుట్రకు పథకం రచిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్‌స్టర్లను పోలీసులు మట్టుబెట్టారు. ఢిల్లీ మరియు బీహార్ పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో భాగంగా వాయవ్య ఢిల్లీలో తెల్లవారుజామున 2:20 గంటల సమయంలో ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీలో తలదాచుకుంటున్న ఈ గ్యాంగ్‌స్టర్లను అడ్డుకునేందుకు ప్రయత్నించగా, వారు పోలీసులపై కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన ఎదురుకాల్పుల్లో నలుగురూ తీవ్రంగా గాయపడ్డారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన వారిని సిగ్మా గ్యాంగ్‌కు చెందిన రంజన్ పాఠక్ (25), బిమ్లేష్ మహ్తో (25), మనీష్ పాఠక్ (33), లిలిఅమన్





ఠాకూర్ (21)లిలిగా పోలీసులు గుర్తించారు. ఈ గ్యాంగ్‌కు నాయకత్వం వహించిన రంజన్ పాఠక్ తలపై రూ. 25,000 రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. బీహార్‌లోని సీతామర్హి, దాని పరిసర జిల్లాల్లో ఐదు సంచలన హత్యలు సహా మొత్తం ఎనిమిది క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఇతను ఉన్నాడు. గత ఏడేళ్లుగా ఈ గ్యాంగ్ హత్యలు, బెదిరింపులు, కాంట్రాక్ట్ కిల్లింగ్‌లతో బీహార్‌లో అనేక నేరాలకు పాల్పడిరది. గ్యాంగ్ లీడర్ రంజన్ పాఠక్ కొంతకాలంగా సోషల్ మీడియా, ఆడియో సందేశాల ద్వారా పోలీసులకే బహిరంగంగా సవాళ్లు విసురుతున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడిరచాయి. ముఖ్యంగా, ఇటీవల లభించిన ఓ ఆడియో క్లిప్‌లో బీహార్ ఎన్నికలకు ముందు వీరు పన్నిన భారీ కుట్రకు సంబంధించిన వివరాలు బయటపడినట్లు సమాచారం. ఈ సమాచారం ఆధారంగానే పోలీసులు ఈ సంయుక్త ఆపరేషన్‌ను చేపట్టినట్లు తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన నలుగురు గ్యాంగ్‌స్టర్లను వెంటనే రోహిణిలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకుని, ఫోరెన్సిక్ బృందాలతో ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ సిగ్మా గ్యాంగ్‌తో సంబంధం ఉన్న మిగతా నెట్‌వర్క్‌ను గుర్తించి, అరెస్ట్ చేసేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# మెడపై తుపాకీ: రష్యా సైన్యంలో చిక్కుకున్న హైదరాబాదీ యువకుడి దీనగాథ..

## స్వదేశానికి రప్పించాలని విజ్ఞప్తి

ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి ఏజెంట్లు మోసం చేయడంతో రష్యా ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో చిక్కుకుపోయిన హైదరాబాద్ యువకుడు మహమ్మద్ అహ్మద్ పంపిన సెల్ఫీ వీడియో దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. యుద్ధానికి వెళ్లనని చెబితే మెడపై తుపాకీ పెట్టి చంపుతామని బెదిరిస్తున్నారని, డ్రోన్ దాడిలో మరణించినట్లు చిత్రీకరిస్తామని సైనిక అధికారులు ఆందోళన కలిగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తనతో పాటు శిక్షణ తీసుకున్న 25 మందిలో ఇప్పటికే 17 మంది మరణించారని, వారిలో ఒక భారతీయుడు కూడా ఉన్నాడని అహ్మద్



ఆ వీడియోలో వెల్లడిరచారు. హైదరాబాద్‌కు చెందిన 37 ఏళ్ల మహమ్మద్ అహ్మద్, ముంబైకి చెందిన కన్సల్టెన్సీ ద్వారా నిర్మాణ రంగంలో ఉద్యోగం కోసం ఈ ఏడాది ఏప్రిల్‌లో రష్యాకు వెళ్లారు. అక్కడకు వెళ్లాక, నెల రోజుల పాటు పని ఇవ్వకుండా ఖాళీగా ఉంచిన తర్వాత అహ్మద్‌తో పాటు మరో 30 మందిని ఓ మారుమూల ప్రాంతానికి తరలించి, బలవంతంగా ఆయుధ శిక్షణ ఇచ్చారని ఆయన భార్య అఫ్షా బేగం విదేశాంగ మంత్రి జైశంకర్‌కు రాసిన లేఖలో ఆరోపించారు. శిక్షణ అనంతరం 26 మందిని ఉక్రెయిన్ సరిహద్దుకు తీసుకెళ్తుండగా, అహ్మద్ సైనిక వాహనం నుంచి దూకడంతో కుడి కాలుకు తీవ్ర గాయమైందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. యుద్ధం చేయడానికి నిరాకరించినందుకు తన భర్తను చంపేస్తామని బెదిరిస్తున్నారని, తమ కుటుంబానికి ఆయనే ఏకైక ఆధారం కాబట్టి, పక్షవాతంతో బాధపడుతున్న అత్త, ఇద్దరు పిల్లలతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామని అఫ్షా బేగం ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ విషయంపై అహ్మద్ కుటుంబం ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీని కలిసి సహాయం కోరడంతో, ఒవైసీ విదేశాంగ శాఖకు, రష్యాలోని భారత రాయబార కార్యాలయానికి లేఖ రాశారు. దీనిపై వెంటనే స్పందించిన మాస్కోలోని భారత రాయబార కార్యాలయం, అహ్మద్ వివరాలను రష్యా అధికారులకు అందించినట్లు వెల్లడిరచింది. అతన్ని సైన్యం నుంచి వీలైనంత త్వరగా విడుదల చేసి, సురక్షితంగా భారత్‌కు పంపాలని రష్యా అధికారులను కోరినట్లు ఎంబసీ అధికారులు తెలిపారు. రష్యా సైన్యంలో చిక్కుకున్న భారతీయుల కేసులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తున్నట్లు వారు హామీ ఇచ్చారు.

# షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీలకు) హిందూ వారసత్వ చట్టం వర్తించదు



## సుప్రీంకోర్టు కీలక తీర్పు

హిందూ వారసత్వ చట్టం షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) సభ్యులకు వర్తించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు హిమాచల్‌ప్రదేశ్‌లోని గిరిజనులకు సంబంధించిన ఓ కీలక కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పు ప్రకారం, హిమాచల్ ప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల్లో కుమార్తెలు తమ స్థానిక గిరిజన ఆచారాలు, సంప్రదాయాల ప్రకారం మాత్రమే ఆస్తిని పొందేందుకు అర్హులు. వారు హిందూ వారసత్వ చట్టం (%నూA%) ప్రకారం ఆస్తిని పొందేందుకు అనర్హులని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు హిమాచల్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును పక్కన పెట్టింది. హెచ్‌ఎస్‌ఏ ప్రకారం గిరిజనులు ఆస్తిని పొందేందుకు అర్హులేనంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు సరికాదని పేర్కొంది. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 2(2)కి హైకోర్టు తీర్పు విరుద్ధంగా ఉందని ధర్మాసనం వివరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 366లోని నిబంధన (25) ప్రకారం ఏ షెడ్యూల్డ్ తెగ సభ్యులకూ హెచ్ఎస్‌ఏ వర్తించదనే నిబంధనను సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

అయితే, హిందూ వారసత్వ చట్టాన్ని ఎస్టీలకు కూడా వర్తింపజేయాలంటూ సుప్రీంకోర్టు గతంలోనే కేంద్ర ప్రభుత్వానికి సూచించిన విషయాన్ని ధర్మాసనం ఈ తీర్పు సందర్భంగా గుర్తుచేసింది. సుప్రీంకోర్టు చేసిన ఈ సూచనను కేంద్ర ప్రభుత్వం పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైందని కూడా ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ తీర్పు గిరిజన ప్రాంతాల్లోని ఆస్తి వారసత్వ హక్కులపై సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న చర్చకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది.

# "మగాడివైతే మాతో పోరాడు"

## పాక్ ఆర్మీ చీఫ్‌కు టీటీపీ కమాండర్ సవాల్..






పాకిస్థాన్‌లో ఉగ్రవాద దాడులు నిర్వహిస్తున్న తెహ్రీక్‌ఏతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) సంస్థ, పాకిస్థాన్ సైనిక నాయకత్వాన్ని నేరుగా సవాల్ చేస్తూ ప్రకంపనలు సృష్టించింది. ఆ సంస్థ కీలక కమాండర్ ఒకరు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను లక్ష్యంగా చేసుకుని వీడియో సందేశం విడుదల చేశారు. ఉన్నతాధికారులకు యుద్ధ సవాల్: వీడియోలో కనిపించిన వ్యక్తిని టీటీపీ సీనియర్ కమాండర్ కాజిమ్‌గా గుర్తించారు. ''సాధారణ సైనికులను చనిపోయేందుకు పంపడం ఆపి, నువ్వు నిజమైన మగాడివైతే మాతో పోరాడు. తల్లిపాలు తాగిన వాడివైతే మాతో యుద్ధం చెయ్'' అంటూ ఆయన నేరుగా ఆర్మీ చీఫ్‌ను ఉద్దేశించి సవాల్ విసిరారు. ఈ హెచ్చరికలను పాకిస్థాన్ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించి, ఈ నెల 21న కమాండర్ కాజిమ్ ఆచూకీ తెలిపిన వారికి 10 కోట్ల పాకిస్థానీ రూపాయల (పీకేఆర్) రివార్డును ప్రకటించింది. దాడి వివరాలను వెల్లడిరచిన టీటీపీ: టీటీపీ కమాండర్ ఈ నెల 8న ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో పాక్ సైన్యంపై జరిపిన మెరుపుదాడికి సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేశారు. ఈ దాడిలో తమ దళాలు 22 మంది సైనికులను హతమార్చాయని, వారి ఆయుధాలు, వాహనాలను స్వాధీనం చేసుకున్నాయని టీటీపీ ప్రకటించింది. అయితే, పాకిస్థాన్ సైన్యం మాత్రం ఈ ఘటనలో కేవలం 11 మంది సైనికులు మాత్రమే మరణించినట్లు అధికారికంగా అంగీకరించింది.

ప్రభుత్వానికి పెరిగిన ఇబ్బందులు: ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వంతో పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, ఆఫ్ఘన్ భూభాగం నుంచి పనిచేస్తున్న టీటీపీ దాడులు ఏమాత్రం తగ్గడం లేదు. టీటీపీ దూకుడుగా వ్యవహరించడం వల్ల లష్కరే జాంగ్వి, ఇస్లామిక్ స్టేట్ ఖొరసాన్ ప్రావిన్స్ వంటి ఇతర హింసాత్మక సంస్థలకు కూడా ధైర్యం వస్తుందని పాకిస్థానీ మీడియా ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఖైబర్ పఖ్తుంఖ్వాలో తీవ్రవాదాన్ని అణచివేయడంలో పాక్ సైన్యం వైఫల్యం చెందుతోందనడానికి ఈ సవాల్ నిదర్శనంగా నిలిచింది.

# ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా మోదీ



మలేషియాలో ట్రంప్‌మోదీ భేటీ రద్దు

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో అక్టోబరు 26 నుంచి 28 వరకు జరగనున్న కీలకమైన ఆసియాన్ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా హాజరుకావడం లేదు. ఈ విషయాన్ని ప్రధాని స్వయంగా ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో తాను వర్చువల్‌గా పాల్గొననున్నట్లు తెలిపారు. ఆసియాన్‌భారత్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తొలుత ప్రధాని మోదీ ఈ సదస్సు నిమిత్తం మలేషియాతో పాటు కంబోడియాలో కూడా పర్యటించాలని ప్రణాళికలు రచించారు. అయితే, ఆయన ఈ సమావేశానికి హాజరుకావడం లేదని ప్రకటించడంతో, కంబోడియా పర్యటన కూడా వాయిదా పడిరది. ఈ సమ్మిట్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహా అనేక దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ప్రధాని మోదీ గైర్హాజరు నేపథ్యంలో, ఈ సదస్సులో జరగాల్సి ఉన్న ముఖ్యమైన ట్రంప్‌మోదీ భేటీ ఈసారి కూడా రద్దు అయినట్లేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ప్రధాని మోదీ సదస్సుకు వ్యక్తిగతంగా హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసేందుకు ఇష్టపడకే ప్రధాని చివరి నిమిషంలో తన ప్రణాళికను మార్చుకున్నారని కొందరు కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానించారు. కీలకమైన ఇండోపసిఫిక్ ప్రాంతంలో భారత్ తన ప్రభావం చూపాల్సిన సమయంలో ప్రధాని వ్యక్తిగతంగా హాజరుకాకుండా వర్చువల్‌గా పాల్గొనడం సరికాదని విపక్షాలు వాదిస్తున్నాయి. అయితే, దేశంలో జరుగుతున్న ముఖ్యమైన పరిణామాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు అనధికారికంగా తెలుపుతున్నాయి.

ఆసియాన్ కూటమిలో మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం, మయన్మార్ వంటి 10 దేశాలు సభ్యదేశాలుగా ఉన్నాయి. వ్యూహాత్మకంగా, ఆర్థికంగా కీలకమైన ఈ ప్రాంతంతో భారత్ సంబంధాలు బలోపేతం చేసుకోవడం చాలా అవసరం. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీకి బదులుగా కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ భారత దేశానికి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలుస్తోంది. భారత్‌ఆసియాన్ భాగస్వామ్యాన్ని ముమ్ముందు మరింత ముందుకు తీసుకువెళ్లడంపైనే భారత ప్రతినిధి బృందం ఈ సమావేశాల్లో ప్రధానంగా దృష్టి సారించనుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in